విద్యుత్ షాక్‌తో కూలీ మృతి

నెన్నెల, ఏప్రిల్ 20 : నెన్నెల సమీపంలోని బొప్పారం దగ్గర మామిడితోటలో వన్యప్రాణుల వేట కోసం అమర్చిన తీగలు తగిలి విద్యుత్ షాక్‌తో కూలీ మృతి చెందిన ఘటన శనివారం ఉదయం జరిగింది. మైలారం గ్రామానికి చెందిన సండ్ర ప్రకాశ్(55) మామిడి తోటలో భార్యతో పాటు కాపలా ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి ప్రకాశ్ మామిడి తోట చుట్టూ ఇనుప తీగలను అటవీ జంతువులను చంపేందుకు అమర్చాడు. శనివారం తెల్లవారు జామున కొక్కెలను తీస్తుండగా తీగలు అతనిపై పడడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన భార్య లక్ష్మి అక్కడికి చేరుకునేలోపే ప్రకాశ్ ప్రాణాలు వదిలాడు. అతని కుక్క కూడా తీగలు తగిలి మృతి చెందింది. కొన్ని రోజులుగా విద్యుత్ తీగలు అమర్చుతున్నట్లు గుర్తించారు. సమాచారం అందడంతో ఎస్ఐ ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అంబలి పంపిణీ

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్20 : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద శనివారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉబేద్ బిన్ యహీయా (తారిక్) ఆధ్వర్యంలో అంబలి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పు ల్లూరి శంకర్, డైరెక్టర్ వెంకటరమణ రెడ్డి, నాంపల్లి శంకర్, రావుల వినాయకరావు, సభ్యులు కాండ్రే విశాల్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి నా క్లయింట్ కొల్లూరి సుధీర్, తండ్రి కీ.శే. భీమయ్య, నివాసము పాత మంచిర్యాల ఆదేశానుసారంతో సాధారణ ప్రజానీకానికి తెలియపరుచునది ఏమనగా, స్వర్గీయ కొల్లూరి భీమయ్య, తండ్రి రామయ్య మరణానంతరము ఆయనకు చెందిన కుటుంబ ఆస్తులకు సంబంధించి కొల్లూరి భీమయ్య కుమార్తె అయిన పసునూటి సువర్ణ, భర్త అరవింద్, నివాసము మంచిర్యాల పార్టిషన్ దావా O.S.No. 25/2023, గౌరవ సీనియర్ సివిల్ జడ్జ్, మంచిర్యాలలో కుటుంబ సభ్యులపై అనగా 1) కొల్లూరి అనసూయ, 2) కొల్లూరి భాస్కర్, 3) కొల్లూరి పోసక్క మరియు 4) కొల్లూరి సుధీర్‌పై దావా వేయగా, ఇట్టి దావా విచారణ నిమిత్తం పెండింగ్‌లో ఉన్నది. ఇదిలా ఉండగా దావా వేసిన పసునూటి సువర్ణ ఇట్టి దావా విషయం కప్పిపుచ్చి దావా విచారణలో భాగమైన ఆస్తులను అనగా (1) దస్తావేజు నెం. 4556/2010, తేది. 17-06-2010, విస్తీర్ణము 400 గజములు, సర్వే నెం. 153/ఆ, మంచిర్యాల శివారు (2) దస్తావేజు నెం. 6038/2010, తేది. 19-08-2010 విస్తీర్ణము 400 గజములు, సర్వే నెం. 153/ఆ, (3) దస్తావేజు నెం. 6039/2010, తేది. 19-08-2010 విస్తీర్ణము 400 గజములు, సర్వే నెం. 153/ఆ, (4) దస్తావేజు నెం. 6040/2010, తేది. 19-08-2010 విస్తీర్ణము 400 గజములు, సర్వే నెం. 153/ఆ, పైన తెలుపబడిన ఆస్తులను ఇతరులకు అన్యాక్రాంతము చేయడానికి ప్రయత్నించుచున్నట్లుగా నా క్లయింట్‌కు తెలియవచ్చినది. కావున కొనుగోలుదారులకు ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియపరచునది ఏమనగా, పార్టిషన్ దావా పెండింగ్‌లో ఉండగా పై భూమిలో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని, ఈ ప్రకటనకు విరుద్ధంగా ఎవరైనా కొనుగోలు లావాదేవీలు జరిపిన యెడల వారికి ఎలాంటి చట్టపరమైన హక్కులు సంక్రమించవని మరియు నా క్లయింట్ తీసుకొను చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఈ బహిరంగ ప్రకటన ద్వారా నా క్లయింట్ ఆదేశానుసారం సాధారన ప్రజానీకానికి తెలియజేయడమైనది.

ఇట్లు: సం/- ఆర్. సునిల్‌శాంతికుమార్, పూదరి శ్రీకర్, న్యాయవాదులు
మంచిర్యాల. సెల్ నెం. 94401 41329.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఘనంగా కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు

- అభినందనలు తెలుపుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాయకులు

మందమర్రి : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

సీసీసీ నస్పూర్ : వృద్ధులకు అన్నదానం చేస్తున్న నాయకులు

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 20: మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను సీసీసీ నస్పూర్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్‌వీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బడికల శ్రావణ్, పార్టీ సీనియర్ నాయకులు కంది క్రాంతి ఆధ్వర్యంలో సీసీసీలోని శ్రీసాయి వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్ మచ్చలేని నాయకుడిగా పేరు సంపాదించి, ప్రజలకు నిస్వార్థంగా సేవ లందిస్తున్నారని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడిపెల్లి వెంకటేశ్, ఆడెపు అరుణ్ ప్రసాద్, సుమంత్, కిరణ్, కల్యాణ్, విద్యార్థి, యువజన నాయకులు పాల్గొన్నారు.

కొప్పులకు బీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు..

మందమర్రి, ఏప్రిల్ 20 : బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు బీఆర్ఎస్ నాయకులు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మందమర్రి పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ధర్మపురిలో ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొప్పులను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తనను గెలిపించేందుకు కృషి చేయాలని కొప్పుల ఈశ్వర్ నాయకులను కోరారు. ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించడంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలను వివరించి ప్రజలను చైతన్యవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎండీ అబ్బాస్, బడికెల సంపత్, బర్ల సదానందం, మద్ది శంకర్, పల్లె నర్సింహులు, కనకం రవీందర్, పూసాల ఓదెలు, మొగురం శ్రీనివాస్, ఎండీ మజార్ తదితరులు పాల్గొన్నారు.

దవాఖాన ముందు కంచె తొలగిస్తున్న అధికారులు

కంచె తొలగింపు

పెంచికల్ పేట్, ఏప్రిల్ 20 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు పది రోజుల క్రితం కొందరు వ్యక్తులు ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశారు. వారికి కంచె తీసేయాలని అధికారులు నోటీసులను అందజేశారు. కబ్జాదారులు స్పందించకుంటే శనివారం తహసీల్దార్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కబ్జా చేసిన స్థలం యొక్క కంచె తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములను అక్రమంగా కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గంగా సింగ్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్

కౌటాల, ఏప్రిల్ 20 : మండలంలోని మోగడ్ ధగడ్, విర్డండి, గుండాయిపేట్, తుమ్మిడ్డి హెట్టి గ్రామాలలో సీఆర్‌పీఎఫ్ బలగాలతో ఎస్ఐ మధుకర్ శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను ఎస్ఐ పరిశీలించారు. ప్రతి ఓటరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. గ్రామాల్లో అవాంఛనీయ ఘటనలు, నిషేధిత మద్యం, మత్తు పదార్థాలు ఇతరాత్ర సామగ్రి పంపిణీ చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్, సివిల్ పోలీసు సిబ్బంది ఉన్నారు.

గుండాయిపేట్‌లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ సాగర్

వాహనాల తనిఖీ

వాంకిడి, ఏప్రిల్ 20 : ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని వాంకిడి ఎస్ఐ డోలకాసి సాగర్ అన్నారు. శనివారం మండలంలోని టోల్ ప్లాజా వద్ద మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న పలు వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కోడ్ పేపథ్యంలో అక్రమంగా నగదు, మద్యం తరలించరాదని సూచించారు. ఈసీ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

మత సామరస్యాన్ని చాటిన ముస్లింలు

కాసిపేట, ఏప్రిల్ 20 : కాసిపేట మండలంలోని ముత్యంపల్లిలో ముస్లింలు మత సామరస్యాన్ని చాటారు. శనివారం ఆంజనేయస్వామి మాలధారణ స్వాములకు ముస్లిం మైనార్టీ నాయకులు మూర్తుజా ఆధ్వర్యంలో భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు సిలార్ ఖాన్, నాయకులు రెహమాన్, అనిల్, షారూఖ్, సోహెల్, స్వాములు మహేశ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

స్వాములకు భోజనం వడ్డిస్తున్న ముస్లింలు

బాధిత కుటుంబానికి పరామర్శ

జన్నారం, ఏప్రిల్ 20 : మండలంలోని చింతలపల్లె గ్రామ పంచాయతీలోని ఇప్పలపల్లెకి చెందిన బీఆర్ఎస్ నాయకుడి కుమారుడు తాళ్లపెల్లి రాకేశ్ కొద్దిరోజుల క్రితం విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. అతని కుటుంబాన్ని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందజేశారు. పార్టీ పరంగా మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఫజల్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, కేపీ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జాన్సన్‌నాయక్

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు

చెన్నూర్, ఏప్రిల్ 20: మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చెన్నూర్ పట్టణంలోని పెద్ద చెరువు బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని శనివారం మున్సిపల్ కమిషనర్ గంగాధర్ ప్రారంభించారు. పట్టణానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలనే చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారి హరికాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో స్కూల్‌డే

దండేపల్లి, ఏప్రిల్ 20 : దండేపల్లి మండలంలోని కన్నేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్కూల్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి మాట్లాడారు. అంగన్‌వాడీ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కూల్ డేలో భాగంగా చిన్నారులకు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, సంధ్య, ఆయాలు ఉన్నారు.

ఉత్సాహంగా గ్రాడ్యుయేషన్ డే

గ్రాడ్యుయేషన్ డేలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 20: సీసీసీ నస్పూర్‌లోని సృష్టి పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన ఈ వేడుకల్లో చిన్నారి విద్యార్థులు వివిధ రకాల దుస్తులతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు ఆటపాటలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అంబాల రాజ్‌కుమార్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయురాళ్లు రజిత, రమాదేవి, రవళి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెళ్లింట విషాదం

- కూతురి వివాహానికి ముందు రోజే రోడ్డు ప్రమాదంలో తండ్రిమృతి

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 20 : మరికొన్ని గంటల్లో కూతురు వివాహం.. ఇంతలోనే తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన మంచిర్యాలలో తీవ్ర విషాదాన్ని నింపింది. మంచిర్యాలలోని ఎంసీసీ కాలనీలో నివాసముంటున్న ఏపూరి కమలాకర్ (48).. పెద్ద కూతురు వివాహం ఆదివారం ఉంది. పెండ్లి పనుల్లో భాగంగా కమలాకర్ తన బైక్‌పై శుక్రవారం అర్ధరాత్రి మంచిర్యాలకు బయలు దేరాడు. ఏసీసీ వద్దకు రాగానే రోడ్డుపై ఉన్న బర్రెను ఢీకొట్టాడు. తలకు తీవ్రగాయాలు కాగా, ఆటోలో మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు వైద్యులు రెఫర్ చేశారు. అక్కడా పరిస్థితి విషమించడంతో అంబులెన్స్‌లో కరీంనగర్‌కు తీసుకవెళ్తుండగా మార్గంమధ్యలో మృతి చెందాడు. ఇంటి పెద్ద మృతితో విహహం నిలిచిపోయింది. కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. కమలాకర్‌కు భార్య సరిత, ఇద్దరు కూతుళ్లున్నారు. ఈయన జైపూర్ పవర్ ప్లాంట్‌లో డోజర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. పట్టణ ఎస్ఐ ఎస్.లక్ష్మణ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

టీఎస్ఎన్‌పీడీసీఎల్ సిబ్బందికి సీపీఆర్ పై అవగాహన

మంచిర్యాల ఏసీసీ, ఏప్రిల్ 20: టీఎస్ఎన్‌పీడీసీఎల్ మంచిర్యాల సర్కిల్ సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన సిబ్బందికి జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీ మంచిర్యాల క్లబ్‌లో శనివారం మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స, కార్డియోపల్మోనరీ రిసస్టేషన్ (సీపీఆర్), తలసేమియా వ్యాధి, రక్తదానంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ శేషారావు మాట్లాడుతూ అవగాహన తీసుకున్న విద్యుత్ శాఖ ఉద్యోగుస్తులు గుండె జబ్బులు వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్న పిల్లల నుంచి పెద్దవారికి వస్తున్నాయన్నారు. గుండెలో నొప్పి ఉన్న వారికి ప్రథమ చికిత్స అందించి సమీప దవాఖానకు చేర్పించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కాసర్ల శ్రీనివాస్ తలసేమియా సికిల్‌సెల్ వ్యాధిపై రక్తదానంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎన్‌పీడీసీఎల్ మంచిర్యాల సర్కిల్ సిబ్బంది, ఏడీ టెక్నికల్ తిరుపతి, సీనియర్ ఇస్పెక్టర్లు సత్తిరెడ్డి, శ్రీనివాస్, రాంగోపాల్ రెడ్డి, రాజన్న, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించాలి

భోజనాన్ని పరిశీలిస్తున్న నోడల్ అనిల్‌కుమార్

దహెగాం, ఏప్రిల్20 : సార్వత్రిక ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాల్లో వారం లోగా సౌకర్యాలు కలిపించాలని జడ్పీ సీఈవో, నోడల్ అధికారి అనిల్‌కుమార్ అన్నారు. శనివారం దహెగాంతో పాటు పార్వతిపేట, పెసర్‌కుంట గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. వెంట ఎంపీడీవో రాజేందర్,కార్యదర్శి ప్రణిత్‌బాబు, తదితరులు ఉన్నారు.

గురుకులంలో సీటు సాధించిన 16 మంది విద్యార్థులు

గురుకులంలో సీటు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ రవీందర్

చెన్నూర్ రూరల్, ఏప్రిల్ 20 : గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన పరీక్షలో ప్రతిభ చూపి చెన్నూర్ మండలంలో అంగ్రాజ్‌పల్లిలోని వివేకానంద విద్యామందిర్ పాఠశాలకు చెందిన 16 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ పిట్టల తిరుపతి, కరస్పాండెంట్ మణికంఠ తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినదించారు.

కొత్తపల్లి పాఠశాల నుంచి 9 మంది విద్యార్థులు..

భీమారం, ఏప్రిల్ 20 : గురుకులానికి కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. నాల్గవ తరగతికి చెందిన 12 మంది విద్యార్థులు ఇటీవల గురుకుల ప్రవేశ పరీక్ష రాయగా 9 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. చెన్నూర్ టీఎస్‌డబ్ల్యూఆర్జేసీ అన్నమొల్ల ఉషస్సు, స్వరజ్ఞ జైపూర్ గురుకుల పాఠశాలకు బోగె అకిరా నందన్, దుర్గం ఆద్రిక్ ద్రోణ, జేగటి పృథ్వి రాజ్, కావెర గౌషిక్, కుమ్మరి మణిశర్మ, కొండ శరత్ కుమార్, మందిమర్రిలో లింగాల ప్రత్యూష ఉత్తీర్ణత సాధించి సీట్లు పొందారు. వీరిని హెచ్ఎం సీహెచ్ అలివేణి, ఎస్‌జీటీ శారద అభినందించారు.

దివ్యాంగులకు ఉచిత కోచింగ్

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 20 : జిల్లాలో డీఎస్సీ , గ్రూప్స్ రాయనున్న దివ్యాంగులకు ఉచిత కోచింగ్ అందించనున్నట్లు వికలాంగుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని దుర్గాబాయి దేశముఖ్ మహిళా సాంకేతిక శిక్షణ సంస్థలో ఉచిత కోచింగ్‌తో పాటు వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గలవారు ఈ నెల 25వ తేదీ లోపు జిల్లా కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, వివరాల కోసం 94914 60658 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

'అలుపెరగని పోరాటం' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న టీఏజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికుమార్

ఆసిఫాబాద్ టౌన్, ఏప్రిల్ 20 : జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర ఆధ్వర్యంలో నిర్వహించిన అలుపెరుగని పోరాటం పుస్తకావిష్కరణ కార్యక్రమానికి టీఏజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై పుస్తకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీకానంద్, కార్తీక్, టీఏజీఎస్ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు మాలశ్రీ, శ్రీనివాస్, సీపీఎం జిల్లా కార్యదర్శి కూశాన రాజన్న, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు నికోడే రవీందర్, అంబేద్కర్ సంఘ నాయకుడు అశోక్ మహల్కార్, బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి పటేల్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిప్ప సురేశ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు చాప్లే సాయిరాం, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, పంచాయతీ సెక్రటరీల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ, నాయకులు కృష్ణ మాచారి, ముంజం ఆనంద్, శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పవన్ కుమార్ డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం నిఖిల్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి అమరులకు ఆదివాసుల నివాళి

కాసిపేట, ఏప్రిల్ 20 : గిరిజన రైతాంగ పోరాటంలో అసువులు బాసిన ఇంద్రవెల్లి అమరవీరుల 43వ సంస్మరణ దినాన్ని శనివారం కాసిపేట మండలంలో దేవాపూర్ కుమ్రం భీం విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ కమిటీ ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. వారి పోరాట స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఆడె జంగు, నాయకపోడ్ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల బాపు, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వెడ్మ కిషన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పేంద్రం హన్మంతు, మండల గౌరవ అధ్యక్షుడు ఆత్రం జంగు, అధ్యక్షుడు సండ్ర భూమయ్య, నాయకపోడ్ సేవా సంఘం నాయకులు తట్ర భీంరావు, రెడ్డి లక్ష్మణ్, సోయాం సురు, మడావి ధర్మారావు, తొడసం సురేశ్, సోమని పోశక్క, యూత్ నాయకులు సీడం జగన్, పెంద్రం విజయ్, కుర్సింగ రవి, సంతోష్, కోవ నాగరాజు పాల్గొన్నారు.

దేవాపూర్‌లో నివాళులర్పిస్తున్న ఆదివాసీ సంఘం నాయకులు

సింగరేణి

ఎన్నికల కోడ్ సాకుగా చూపుతూ సమస్యల పరిష్కారంలో జాప్యం

-ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

బెల్లంపల్లి, ఏప్రిల్ 20 : సింగరేణి యాజమాన్యం ఎంపీ ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపి కార్మికుల ఉద్యోగులు, బదిలీల ప్రక్రియ, ఇతర సమస్యల పరిష్కారాన్ని జాప్యం చేస్తున్నదని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించారు. గని పిట్ కార్యదర్శి, బెల్లంపల్లి బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్ అధ్యక్షతన శనివారం శాంతిఖని గని ఆవరణలో జరిగిన గేట్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్‌తో కలిసి మాట్లాడారు. గనుల్లో రక్షణకు సంబంధించిన సరైన పరికరాలు లేకపోవడంతో కార్మికులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ ఇన్‌చార్జి చిప్ప నర్సయ్య, గని అసిస్టెంట్ పిట్ కార్యదర్శి మంతెన రమేశ్, ఉపాధ్యక్షుడు మురుక ప్రశాంత్, నాయకులు రత్నం ఐలయ్య, బొంకూరి రాంచందర్, బండి రాజన్న, పీ సురేశ్, ప్రవీణ్, రామకృష్ణ, కొమురయ్య, సీహెచ్.సారయ్య, మంతెన భాస్కర్, పొట్ల రాజలింగు, ఆర్ వెంకటయ్య, కే. అవోఖ్, సంతోష్, శ్రీకాంత్, గణేశ్, డీ రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.తిరుపతి

రెబ్బెన, ఏప్రిల్ 20 : సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్.తిరుపతి, ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి పేర్కొన్నారు. శనివారం గోలేటి ఏఐటీయూసీ కేఎల్ మహేంద్రభవన్‌లో ఏరియా వర్క్‌షాప్, ఏరియా స్టోర్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు దశల వారీగా పరిష్కరించటం కోసం కృషి చేస్తామని అన్నారు. ఏరియా వర్క్‌షాప్‌